## We Are in The News

### Sakshi

Date: 18, Sep, 2009

Page: 04

### ఔత్సాహికులకు అవకాశం.. వచ్చేనెల్లో టై-ఐఎస్‌బీ కనెక్ట్ 2009

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ద ఇండస్ ఎంట్రప్రెన్యూర్స్(టై), ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) సంయుక్తంగా వచ్చే నెల 22, 23 తేదీల్లో 5వ టై-ఐఎస్‌బీ కనెక్ట్ 2009ను నిర్వహించనున్నాయి. పెట్టుబడిదారులను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఒకే వేదికపైకి తేవడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం. విస్తృత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇది దోహదం చేస్తుందని టై బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడు జేఏ చౌదరి పేర్కొన్నారు. ముప్పైకి పైగా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలు కార్యక్రమంలో పాల్గొననున్నాయని, అలాగే పలు కంపెనీలు స్టాళ్లను ఏర్పాటు చేస్తాయని ఆయన అన్నారు. ఈవెంట్ హోస్ట్ పార్టనర్‌గా మారియట్ హోటల్ వ్యవహరిస్తోంది. ఈవెంట్‌లో పాల్గొనదలిచినవారు ముందుగా తమ పేరు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది.